## ఆపత్కాలంలో ఆపన్న హస్తం
## ముఖ్యమంత్రి సహాయ నిధి(సియంఆర్ ఎఫ్)



పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ డాసిద్దం. ఉజ్వల్ రెడ్డి నివాసంలో ఆదివారం జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 11 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎం ఆర్ ఎఫ్) చెక్కులను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాసిద్దం.





మంగళవారం 19 ఆగస్టు 2025 పేజీలు : 12


### ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి

# కార్మికుల వలసలు?

ప్రయాణం... ప్రాణాలు దక్కేనా....?

ఇతర రాష్ట్రాల కూలీలకు రక్షణ కరువు...!

260 పరిశ్రమలు ఉన్న చట్టాలకు విరుద్ధంగా కొన్ని పరిశ్రమలలో ఈ ఎస్ ఐ,పి ఎఫ్, కార్మికుల తో వెట్టి చాకిరి చేయిస్తున్న పరిశ్రమ యజమాన్యాలు.

అందుబాటులో లేని ఫైర్ స్టేషన్...!

గుక్క బిక్కు మంటూ గడుపుతున్న పరిశ్రమ కూలీలు...

పరిశ్రమల చుట్టూ బెల్ట్ షాపులే...!



పొట్టకూటి కోసం కుటుంబాలకు దూరంగా బ్రతుకుతూ నెలవారి ఖర్చులకు ఇంటికి డబ్బు పంపడానికి ఇక్కడికే వచి గోడ్డు కష్టం చేస్తూ పరిశ్రమలు విధించే షరతులకు తల వంచుతూ జీవితం కోసం పోరాటం చేస్తున్న ఇతర రాష్ట్రాల కూలీలకు ప్రాణ రక్షణ ఉందా అంటే లేదనే అనుకోవచ్చు..లిమెదక్ జిల్లా ఉమ్మడి తూప్రాన్ మనోహరబాద్ మండలాల్లో ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, కళ్ళకల్, కూచారం చిన్న పెద్ద తరహా పరిశ్రమలు 260 నుండి 300 మధ్యలో పరిశ్రమలు ఉంటాయి.ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వారు 80 శాతం అయితే ఇక్కడిక్కడి వారు 20 శాతం అంతే. లిబయట రాష్ట్రాల వారికి ఎక్కువ ప్రాముఖ్యత... పరిశ్రమలలో కష్టతరమైన పనులను ప్రాణ హాని ఉన్న మిషనరీ దగ్గర ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని ఎక్కువ తీసుకోవడం మనం గమనించవచ్చు. దీనికి కారణం పరిశ్రమలో ఎక్కువ ప్రాణాలు కోల్పోయిన వారు ఇతర రాష్ట్రాల వారే..బీహార్, ఉత్తర ప్రదేశ్,మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ఇలా ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలకు పరిశ్రమలు ప్రాముఖ్యత ఇస్తున్నారు.

## పోరాటయోధుడు సర్వాయి పాపన్న గౌడ్




సర్దార్ సర్వాయి పాపన్న అందరికీ ఆదర్శమని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పలువురు గౌడ సంఘం నాయకులు కొనియాడారు.

## గ్రామాల ప్రజలను తక్షణమే అధికారులు అప్రమత్తం చేయాలి

తూప్రాన్ మండలంలో ని సోమవారం కిష్టాపూర్, ఆబోతుపల్లి సమీపంలో గల హల్ది వాగు భారీగా పొంగుతున్న నేపథ్యంలో ఘటన స్థలికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేరుకొని పరిశీలించారు. హల్దీ వాగు గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు గాను కిష్టాపూర్ ఆయకట్ట భారీగా పొంగిపొర్లుతుంది.



# ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి కార్మికుల వలసలు...?






ప్రయాణం... ప్రాణాలు దక్కేనా....?

ఇతర రాష్ట్రాల కూలీలకు రక్షణ కరువు...!

260 పరిశ్రమలు ఉన్న చట్టాలకు విరుద్ధంగా కొన్ని పరిశ్రమలలో ఈ ఎస్ ఐ,పి ఎఫ్, కార్మికుల తో వెట్టి చాకిరి చేయిస్తున్న పరిశ్రమ యజమాన్యాలు.

-అందుబాటులో లేని ఫైర్ స్టేషన్...!

లిగుక్క బిక్కు మంటూ గడుపుతున్న పరిశ్రమ కూలీలు...

లిపరిశ్రమల చుట్టూ బెల్ట్ షాపులే...!

**మనోహరాబాద్, ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి )** పొట్టకూటి కోసం కుటుంబాలకు దూరంగా బ్రతుకుతూ నెలవారి ఖర్చులకు ఇంటికి డబ్బు పంపడానికి ఇక్కడికే వచి గోడ్డు కష్టం చేస్తూ పరిశ్రమలు విధించే షరతులకు తల వంచుతూ జీవితం కోసం పోరాటం చేస్తున్న ఇతర రాష్ట్రాల కూలీలకు ప్రాణ రక్షణ ఉందా అంటే లేదనే అనుకోవచ్చు..లిమెదక్ జిల్లా ఉమ్మడి తూప్రాన్ మనోహరబాద్ మండలాల్లో ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, కళ్ళకల్, కూచారం చిన్న పెద్ద తరహా పరిశ్రమలు 260 నుండి 300 మద్యలో పరిశ్రమలు ఉంటాయి.ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వారు 80 శాతం అయితే ఇక్కడిక్కడి వారు 20 శాతం అంతే. లిబయట రాష్ట్రాల వారికి ఎక్కువ ప్రాముఖ్యత... పరిశ్రమలలో కష్టతరమైన పనులను ప్రాణ హాని ఉన్న మిషనరీ దగ్గర ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని ఎక్కువ తీసుకోవడం మనం గమనించవచ్చు. దీనికి కారణం పరిశ్రమలో ఎక్కువ ప్రాణాలు కోల్పోయిన వారు ఇతర రాష్ట్రాల వారే..బీహార్, ఉత్తర ప్రదేశ్,మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ఇలా ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలకు పరిశ్రమలు ప్రాముఖ్యత ఇస్తున్నారు. లివారు ప్రమాదంలో చనిపోయిన నష్టం తక్కువే అనే ఆలోచన.. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కులిలు ప్రమాద వశాత్తూ చనిపోతే అన్ని శాఖల అధికారులను ఓపించి మెప్పించి బాధితుని తు తూ మంత్రంగా ఏదో రూపంలో సహాయం చేసి చేయనట్టు చేసి చేతులు దులుపుకుంటున్నారు. అందుబాటులో లేని ఫైర్ స్టేషన్... లిఇన్ని పరిశ్రమలు ఇక్కడ ఉన్న ఎదైన అగ్ని ప్రమాదం జరిగితే మంటలు నియంత్రణ చేయడానికి ఒక్క ఫైర్ స్టేషన్ కూడా ఉమ్మడి తూప్రాన్ మనోహరబాద్ మండలాల్లో లేకపోవడం గమనార్హం. అనుకోకుండా ఎదైన అగ్ని ప్రమాదం జరిగితే 35 కిలో మీటర్ల దూరం నుండి నర్సాపూర్ నుండి ఫైర్ ఇంజన్ రావాలి అప్పటి వరకు ఇక్కడ ప్రాణ నష్టం ఎంత ఆస్తి నష్టం ఎంత ఒకసారి అధికారులు ఆలోచించాలని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు... లిసేఫ్టీ లేని పరిశ్రమలు కొన్నయితే.. నిబంధలు పాటించ కుండా పొల్యూషన్ వేద జల్లుతూ ప్రజల,కార్మికుల ప్రాణాలు హరిస్తున్న పరిశ్రమలు కొన్ని.. కనీస సేఫ్టీ లేకుండా ఇప్పటి వరకు చాలా మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన ఎవరికి పట్టింపు లేకుండా పోయింది ప్రాణమే కదా అనే స్థితికి దిగజారిపోయింది. జల కాలుష్యం తో వాయు కాల కాలుష్యం తో ఎంతో మంది చుట్టూ ప్రక్కల ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు.పలు మార్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు వాటిపై చర్యలు ఎప్పుడూ తీసుకుంటారు వేచి చూడాలి... పరిశ్రమల చుట్టూ బెల్ట్ షాపులు.. కూలీలలనే టార్గెట్ గా చేస్తూ సమయ పాలన లేకుండా రాత్రి పగలు లేకుండా 24 గంటలు బెల్ట్ షాపులు ఉండడంతో కార్మికులూ ఎక్కువ మద్యానికి అలవాటు పడి ఉపాధి లో నిర్లక్షం వహించి ప్రాణాలు కోల్పోయి,కుటుంబాలను రోడ్డు పాలు చేసుకుంటున్నారు.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పరిశ్రమల చుట్టూ ఉన్న బెల్ట్ షాపులు పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పోరాటయోధుడు సర్వాయి పాపన్న గౌడ్





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** సర్దార్ సర్వాయి పాపన్న అందరికీ ఆదర్శమని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పలువురు గౌడ సంఘం నాయకులు కొనియాడారు. సోమవారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలో పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి, మెదక్ జిల్లా భాజపా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ పాల్గొని పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు, నాటి పాలకుల నిరంకుశ పాలనపై యుద్ధం చేసిన యోధుడు, రాచకపు దోపిడీని వ్యతిరేకించిన దీశాలి అని ఆయన గొప్పతనాన్ని చాటారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం సర్వాయి పాపన్న పాటు పడ్డారని పేర్కొన్నారు. దొరలు, పెత్తందారుల అధిపత్యాన్నీ అణచివేతకు ఎదురొడ్డి పోరాడిన వీరుడు, బలహీన వర్గాల అభివృద్ధికి నిత్యం పరితపించిన యోధుడు పాపన్న గౌడ్ అని ఆయన స్ఫూర్తితో ముందుకెళ్లాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, లలిత నర్సింగ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, హత్నూర మండల క్రిష్ణ శివ్వంపేట్ మండల నాయకులు మన్నే శ్రీనివాస్, శివ ప్రసాద్ గౌడ్, మహేష్, సుధీర్ కుమార్ గౌడ్, అజ్మత్, ఆంజనేయులు, మల్లేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొనారు.

## గ్రామాల ప్రజలను తక్షణమే అధికారులు అప్రమత్తం చేయాలి

**హల్ది వాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**తూప్రాన్ ప్రజాజ్యోతి ఆగస్ట్ 18** తూప్రాన్ మండలంలో ని సోమవారం కిష్టాపూర్, ఆబోతుపల్లి సమీపంలో గల హల్ది వాగు భారీగా పొంగుతున్న నేపథ్యంలో ఘటన స్థలికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేరుకొని పరిశీలించారు. హల్దీ వాగు గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు గాను కిష్టాపూర్ ఆయకట్ట భారీగా పొంగిపొర్లుతుంది. యావపూర్ సమీపంలో ఉన్న హల్దీవాగు వరద భారీగా పోటెత్తింది. ఈ నేపథ్యంలో ఆబోతుపల్లి లోని హల్ది వాగు తీవ్ర రూపం దాల్చింది.ఇందులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ సమీప గ్రామాలైన కిష్టాపూర్, గుండ్రెడ్డిపల్లి, ఆబోతుపల్లి, వెంకట రత్నాపూర్ గ్రామాల ప్రజలను తక్షణమే అధికారులు అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. వరద ఉధృతి తగ్గేవరకు ప్రజలు వెళ్లకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులతో హెచ్చరించారు.

## ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**



**మెదక్ (ప్రజాజ్యోతి )**రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని మాజీ శాసన సభ్యురాలు మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి సోమవారం ప్రజలకు పిలుపునిచ్చారు. వివిధ జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి చెరువులు మత్తల్లు దుంకుతున్నాయి, ఎవరు కూడా వాగులు దాటే ప్రయత్నం దయచేసి చేయొద్దని తెలిపారు. మెదక్ నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో శిధిలావస్థలో ఉన్న ఇళ్లను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ ఆఫీసుల్లో కానీ స్కూళ్లలో కానీ సంఘ భవనాల్లో కానీ పునరావాసం పొందాలని కోరారు. ఏదైనా సమస్య ఉంటే అధికారులను సంప్రదించి వారి సూచనలను సహాయ సహకారాలను పొందాలన్నారు. ఇంకా రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

## కడ్పల్ చెరువు గండి చకచక్యంగా వ్యవహరించిన తహశీల్దార్



**సిర్గాపూర్ ఆగస్టు 18(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని కడ్పల్ గ్రామ శివారులో గల కొచ్చేరు చెరువుకు రాత్రి కురిసిన వర్షానికి గండి పడింది. వెంటనే స్పందించిన తహసీల్దార్ హేమంత్ కుమార్. అధికారులను అప్రమత్తం చేసి గండిని పూడ్చించారు. ఈ చెరువు కింద సుమారు 100 ఎకరాల పంటకు నీరు అందుతుంది. తహసీల్దార్ చొరవకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేవన్యూ సిబ్బంది ఆర్ఐ మదన్ మోహన్, ఇరిగేషన్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేత

**చిన్నశంకరంపేట (ప్రజా జ్యోతి)** యువత సామాజిక సేవ రంగంలో ముందుకు రావాలని అలాంటప్పుడే సేవ గుర్తింపు లభిస్తుందని సానిక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ శివ అన్నారు. సోమవారం రామయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ చెందిన యోగ వాహి ఎంటర్ప్రైజెస్ సాయికిరణ్ సహకారంతో ఖాజాపూర్ తాండ పంచాయతీలోని పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందివడం జరిగిందని తెలిపారు. అలాగే ఖాజాపూర్ తండాలో ఇటీవల కాళ్లు కోల్పోయిన రమేష్కు కానిస్టేబుల్ సాయికుమార్ నరేష్ ఆర్థిక సాయం అందించారన్నారు. గ్రామాలలో ఉండే ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్కూళ్లకు పోటీచేల తయారు చేయాలని ప్రతి ఒక విద్యార్థులు ఆటపాటల్లో ముందుండాలని తెలిపారు. ఈ




కార్యక్రమంలో సానిక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ పోలీస్ కానిస్టేబుల్ సాయి నరేష్ ఫౌండేషన్ సభ్యులు గణేష్ సుమన్ రమేష్ మోతిలాల్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షంతో అలుగులు పారుతున్నచెరువులు కుంటలు.

చెరువుకుంటలను పరిశీలిస్తున్న అధికారులు

**చిన్నశంకరంపేట(ప్రజా జ్యోతి)** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో చెరువులో కుంటలు జలకలను సంతరించుకున్నాయి. వర్షపు నీటితో చెరువులు కుంటలు నిండి నిండుకుండలా మారాయి. దీంతో చెరువులో నీరు అలుగులు పారుతున్నాయి. దీంతో చెరువు పైభాగంలో, లోతట్టు ప్రాంతాల్లో సాగుచేసిన వరి పంట తదితర గ్రామాలలో నీట మునిగాయి. దీంతో కలిసి సూరారం గ్రామంలో రెడ్డి చెరువు అలుగు పాడుతుండడంతో అధికారి వెంకటయ్య, ఎంపీడీవో దామోదర్, పంచాయతీ సెక్రెటరీ నాంచారి, పవన్ గౌడ్,లు వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టారు. భారీ వర్షాలకు ఆయా




గ్రామాలలో ఇల్లు కూలిపోయిన వారింటికెళ్లి స్థానిక తహసిల్దార్ మాలతి, ఎంపీడీవో దామోదర్ ఈవో ప్రదీప్ కుమార్ పరిశీలించారు. భారీ వర్షాలకు గాను ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు

# వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, సీఐ రంగాకృష్ణ


**తూప్రాన్ ప్రజాజ్యోతి ఆగస్టు 18** వినాయకచవితి సందర్భంగా వినాయక మండపాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మరియు తూప్రాన్ సిఐ రంగా కృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి పోలీసు అధికారి నుంచి నిర్వాహకులు అనుమతి పొందాలన్నారు. ఒకవేళ పర్మిషన్ తీసుకోకుండా, వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవు అంటున్నారు.వారి పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ దగ్గరికి వెళ్లి కచ్చితంగా పర్మిషన్ తీసుకోవాలన్నారు. మండపాలు ఏర్పాటు చేసుకునే ప్రతి ఒక్కరు ఏ పోలీసు స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల్లోని వినాయక కమిటీ ఫోటోలతో పాటు పర్మిషన్ కచ్చితంగా తీసుకోవాలన్నారు. వినాయక చవితి నిమజ్జనంలో భాగంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా వినాయక కమిటీ సభ్యులు చూసుకోవాల్సి ఉంటుందన్నారు. వినాయక నిమజ్జనంలో భాగంగా ఎవ్వరైనా సరే మత్తు పానీయాలు సేవించి, గొడవలకు దారి తీసిన, ఏదైనా



గొడవలకు పాల్పడినకఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎట్టిపరిస్థితుల్లో బలవంతపు చందాలు వసూళ్లు చేయరాదని, ఊరేగింపు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# చాముండేశ్వరి బ్రిడ్జి అడిషనల్ కలెక్టర్ పరిశీలన

**:ప్రజా జ్యోతి చిలిపిచేడ్** వాతావరణశాఖ సూచనమేరకు భారీ వర్షాలు దృష్టిలో పెట్టుకొని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు ఈ సందర్భంగా చాముండేశ్వరి బ్రిడ్జి మరియు బద్రాా తండా కట్టడామేజ్ ను పరిశీలించి కట్టమరమత్తులు వెంటనే చేపట్టాలని నీటి పారుదల అధికారులకు ఆదేశించారు



చెరువులకు గండ్లు ఉంటే సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులకు గ్రామాలలో ఇండ్లుకూలిపోయిన పంచాయతీ సెక్రటర్మరియు తహసిల్దర్ గారికి రిపోర్ట్ ఇవ్వాలన్నారు ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ సహదేవ్ పౌరసరఫరాల అధికారి నిత్యానంద ఏంపిడివో ప్రశాంత్ ఏపియం శ్యామ్ తదితరులు పాల్గొనారు

# పోలీసులు సివిల్ తగాధాలో జోక్యం చేసుకుంటే చర్యలు తప్పవు

జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావ్ హెచ్చరిక



**మెదక్ (ప్రజాజ్యోతి )** సివిల్ తగాదాల్లో ఎవరైనా పోలీస్ లు తల దూర్చిన శాఖ పరమైన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావ్ హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసులు సివిల్ విషయాలలో ఎవరు కూడా తలదూర్చవద్దని ఎవరైనా ఇది వరకు సివిల్ తగాధాలో పోలీసుల ద్వారా జిల్లాలో ఏవరైనా బాధింపబడినట్లైతే పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ కు గాని( ౦91 87126 57888) లేదా నేరుగా వచ్చితనను కలవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# బహుజనుల ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్




**మెదక్( ప్రజాజ్యోతి )** పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప బహుజన విప్లవకారుడు, ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ టెంపుల్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి అదనపు కలెక్టర్ నగేష్ , గౌడ సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏండ్ల కిందనే కృషి చేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, గడ్డ మీది కృష్ణ గౌడ్, మడూరి కృష్ణ గౌడ్, మంగ అశోక్ గౌడ్, శేఖర్ గౌడ్,యాదగిరి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శంఖర్ గౌడ్, ఏబిసిడిఓ గంగా కృష్ణ, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టు గంగారం, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ శ్రీనివాస్, ప్రణయ్, మహేందర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనజీవనం స్తంభించిపోకుండా ప్రజలకు తక్షణ చర్యలు

**క్షేత్రస్థాయిలో ప్రజలను రక్షించేందుకు**

**జిల్లా పాలన యంత్రాంగం సిద్ధంగా ఉంది**


**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 18** రానున్న 48 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.సోమవారం ఆయన తూప్రాన్ మండలం కిష్టాపూర్ గుండ్రెడ్డిపల్లి వెళ్లే రహదారి పై వెళ్తున్న హల్దీ వాగును ,వెల్దుర్తి మండలం వెల్దుర్తి ఉప్పిలింగాపూర్ రోడ్ లోని హల్దీ పై ఉన్న బ్రిడ్జిని క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న 48 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రెవెన్యూ పోలీస్ పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులు జాయింట్ బృందాలు ఏర్పాటు చేసి యావత్ జిల్లా యంత్రాంగం ప్రజలకు రక్షణగా ఉందని భరోసా కల్పిస్తూ ప్రజలకు తక్షణ సహాయ సహకారాలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని అధికారులకు చెప్పారు. పొంగి పొర్లుతున్న వాగులు దాటకుండా పటిష్ట బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేసేలా పటిష్ట చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. చెరువులు, వాగులు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రిస్తున్నట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తాసిల్దారులు, పంచాయతీ సెక్రటరీలు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో అర్హులైన లబ్ధిదారులందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నరసింహ రెడ్డి**



**జహీరాబాద్,ఆగష్టు 18( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ కోహిర్ మండల సేకాపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. అట్టి సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం అర్హులందరికీ రేషన్ కార్డులు పంపిణీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానానికి లోబడి నిలబెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. బలహీన వర్గాలకు ఏ స్కీమ్ వచ్చిన దానికి బేస్ రేషన్ కార్డు అవసరం ఉంటుందని ఇందిరమ్మ ఇండ్లు గాని గృహానికి ఉచిత కరెంటు గాని రాజీవ్ యువ శక్తి గాని సబ్సిడీ గ్యాస్ గాని ప్రతి ఒక్క దానికి అర్హులు తెల్ల రేషన్ కార్డుదారులే అని అన్నారు .గత ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి ఒక్క రేషన్ కార్డు కూడా బీదలకు ఇవ్వలే దన్నారు. రేషన్ కార్డుదారులందరికీ ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం అందిస్తుందన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఇచ్చిన దొడ్డు బియ్యం తినేవారు కాదని అమ్ముకునేవారని అలా రీసైకిల్ అయి అదే బియ్యం మళ్లీమళ్లీ వచ్చి పోయేదని కానీ ఇప్పుడు సన్న బియ్యం ప్రతి ఒక్క లబ్ధిదారుడు దాన్ని తింటున్నారని అన్నారు. ప్రజలకు అవసరమయ్యే బియ్యాన్ని పండించేందుకు రైతులకు క్వింటాలకు 500 బోనస్ ఇస్తున్నందున రైతులు కూడా చాలా సంతోషంగా ఉన్నారన్నారు. మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం 200 యూనిట్ల వరకు పేదలకు కరెంట్ రైతులకు రుణమాఫీ అదేవిధంగా సంవత్సరానికి ఎకరాకు 12 వేల రూపాయలు రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం ఇస్తుందన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు రైతులకు వ్యవసాయానికి ఉచిత కరెంటును ఇచ్చిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారు బీదవాళ్ల ఇండ్లకు 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇస్తుందన్నారు. ఇంకా మూడున్నర సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మిగతా సంక్షేమ పథకాలన్నీ కూడా ఇట్టి కాలంలో పూర్తి చేస్తుందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు.కార్యక్రమంలో మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అక్బర్ హుస్సేన్ సి డి సి డైరెక్టర్ జి మల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ఇమాం పటేల్ మాజీ ఎంపిటిసి ఎస్ నరసింహులు మాజీ సర్పంచ్ ప్రతినిధి చెన్నారెడ్డి పంచాయతీ గ్రామ నాయకులు చేస్మోదిన్ ఆరిఫుద్దీన్ షేక్ అలీ కుర్షిద్ బయ్ నారాయణ గౌడ్ సైఫుద్దీన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**నర్సాపూర్ శాసన సభ్యురాలు..సునీత లక్ష్మారెడ్డి**



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 18** రాష్ట్రంలో నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు.వివిధ జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, చెరువులు మత్తల్లు దుంకుతున్నాయి ఎవరు కూడా వాగులు దాటే ప్రయత్నం దయచేసి చేయొద్దని ఈ సందర్భంగా ఆమె కోరారు.నర్సాపూర్ నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో శిధిలావస్థలో ఉన్న ఇళ్లను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ ఆఫీసుల్లో కానీ, స్కూళ్లలో కానీ, సంఘ భవనాల్లో కానీ పునరావాసం పొందాలని మనవి చేశారు. ఏదైనా సమస్య ఉంటే అధికారులను సంప్రదించి వారి సూచనలను సహాయ సహకారాలను పొందలని, ఇంకా రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# వినాయక మండపం ఏర్పాటుకు ముందస్తు సమాచారం తప్పనిసరి

**కోహీర్ సబ్-ఇన్స్పెక్టర్ నరేష్**




**జహీరాబాద్, ఆగష్టు 18( ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన గణేష్ విగ్రహాలు పెట్టె ప్రతి ఒక నిర్వాహకులకు సోమవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో కోహీర్ సబ్ -ఇన్స్పెక్టర్ నరేష్ ఒక ప్రకటనలో తెలిపిన ప్రకారం వివిధ గ్రామాలకు చెందిన చిన్ని పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక గణేష్ మండప నిర్వాహకులకు లింక్ పై మీ యొక్క గణేష్, మండపం వివరాలు అన్ని దిగువనా తెలిపిన లింక్ లో నమోదు చేసుకొని ఒక సెట్ జిరాక్స్ పోలీస్ స్టేషన్ లో ఇవ్వగలరు మీరు సరైన సమాచారం ఇచ్చినచో ఇట్టి మండపలకు పోలీస్ వారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగ కుండా సారైనా భద్రత ఏర్పాట్లు చేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరూ సకాలంలో పూర్తి సమాచారం ఇచ్చి సహకరించగలరు అని ఎస్ఐ నరేష్ తెలిపారు.

# తెలంగాణ వీర శివాజీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్..

**మొగుల్ సైన్యంపై యుద్ధం చేసిన వీరుడు.....**

**పేటలో ఘనంగా పాపన్న గౌడ్ 375 వ జయంతి...**




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు పెద్ద శంకరం పెట్ మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్, నారాయణ గౌడ్, రాజన్ గౌడ్ ,మాట్లాడుతూ 1650 ఆగస్టు 18 ఖిలా షాపూర్ గ్రామంలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కల్లుగీత వృత్తిలో ఉంటూనే కుల వివక్ష దౌర్జన్యా లకు ఎదురు నిలిచేవాడు .బహు జనుల అణగరిన వర్గాల కోసం మొగుల్ సామ్రాజ్యంపై దండెత్తి గోల్కొండ కోటపై తెలంగాణ జెండాను ఎగుర వేసిన ధీరుడు అని అన్నారు. బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం ముస్లింల జమీందారుల అధికారాన్ని ఆధిపత్యాన్ని అంతమందించడానికి ఎదురొడ్డి నిలబడిన పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన స్ఫూర్తితో ముందుకెళ్లాలని కొనియాడారు. ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చేయాలని జమీందారుల దొరల దుర ఘాతాలను రూపుమాపడానికి గేరిల్ల సైన్యాన్ని తయారుచేసి మొగుల్ సైన్యంపై దాడి చేసిన ఖిలా షాపూర్ రాజ్యాన్ని స్థాపించాడు. బ్రిటన్ మ్యూజియంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం చరిత్ర ఇండియన్ రాబిన్ హుడ్ గా పేరుగాంచారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాకిర్ అలీ, ఎంపీ ఓ అలీ పెద్ద శంకరంపేట్ మండల గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

# ఆపత్కాలంలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి(సియంఆర్ ఎఫ్)

తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం. ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్,ఆగస్టు18( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ డా??సిద్దం. ఉజ్వల్ రెడ్డి నివాసంలో ఆదివారం జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 11 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎం ఆర్ ఎఫ్) చెక్కులను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం. ఉజ్వల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా యన్.గిరిధర్ రెడ్డి, డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుం దన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ కి, సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కీ,.డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి కు చెక్కులు పొందిన లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాంలింగా రెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్,మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, మాజీ యం.పి.పిలు గుండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, మాజీ సోసైటి చైర్మన్ ధనసిరి మల్లికార్జున్ రెడ్డి, మైనార్టీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు జమిలాలోద్దీన్, మాజీ జెడ్పీటీసీలు, మాజీ యం.పి.టి.సిలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లబ్దిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నర్సింహా స్వామికి అభిషేకం అర్చనలు

స్వామి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలి
మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్





కొల్చారం( ప్రజాజ్యోతి) దానాలన్నింటిలో అన్నదానం గొప్పదని మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్ ( గజినీ) అన్నారు. సోమవారం అప్పాజీపల్లి లో శ్రావణమాసం సందర్భంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి అభిషేకం అలంకరణ పూజ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయిని సునీతా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి ఆశీస్సులతో పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలందరు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆ స్వామి ని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కన్నే బోయిన ధనరాజ్ )సదాల తిరుపతి. తిమ్మాకాపల్లి గోపాల్, నర్సింలు, పితిరి రవి, శ్రీహరి, చింతల కిషన్, భాగయ్య, వేణు. శరత్, కొరంపల్లి వెంకటేశం, రాజు ,అనిల్, చింతల కృష్ణా, మహేష్, బిక్షపతి, యువకులు పెద్దలు, మహిళలు గ్రామస్తులు అందరూ హాజరై శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని పూజాలు చేసి తీర్థ ప్రసాదాలు తీసుకోని అన్నదాన వితరణ లో పాల్గొన్నారు.

# పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలి

జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు




**మెదక్ (ప్రజాజ్యోతి )ఆగస్టు 18:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదిదారుల నుండి 11 ఫిర్యాదులను జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస రావు స్వీకరించారు.సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించా ల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేశారు.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగిం చుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లాపోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.

## సిపిఎస్ రద్దు మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ




**రాయికోడ్ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న పిఆర్టియు టీఎస్ తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమం పోస్టర్ ను రాయికోడ్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పి ఆర్ టి యు నాయకులు ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. మండల శాఖ అధ్యక్షులు యాదవులు మాట్లాడుతూ.. ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. సిపిఎస్ వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతుంది కాబట్టి ఓ పి ఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్సింలు,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖైరతాలి, మండల కార్యదర్శి పాండురంగారెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారీ వర్షం కారణంగా కూలిన పెంకుటిండ్లు

తహసిల్దార్ బాల లక్ష్మి



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్టు 16**వెల్దుర్తి మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి మండలంలోని మానేపల్లి గ్రామంలో నాలుగు ఇల్లు, మంగలిపర్తి గ్రామంలో మూడు ఇల్లు, వెల్దుర్తిలో రెండు పాక్షికంగా దెబ్బతిన్నాయని తహసిల్దార్ బాల లక్ష్మి తెలిపారు. సోమవారం ప్రజల ద్వారా విషయం తెలుసుకున్న తహసిల్దార్ ప్రమాదం జరిగిన వెంటనే రెవెన్యూ శాఖ అధికారులతో సంఘటనా స్థలానికి చేరుకొని పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లని పరిశీలించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని స్థానికులు అధికారులను కోరారు.నష్టపోయిన తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

:తహశీల్దార్



**సిర్గాపూర్ ఆగస్టు 18(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల ప్రజలకు తహసీల్దార్ హేమంత్ కుమార్ సూచనలు జారీ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, పొంగి పొర్లుతున్న కాలువలు, చెరువులు, కుంటల వైపు వెళ్లకూడదని, కరెంట్ స్తంభాలను తాకొద్దని, నీళ్లు వేడిచేసి తాగాలని తెలిపారు. ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే గ్రామ పంచాయితీ కార్యదర్శికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ఘనంగా బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు.

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు గౌడ సంఘం అధ్యక్షులు కళాలి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం గౌడ సంఘం అధ్యక్షులు కలాలి నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ.. బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. పీడిత జనుల కోసం బహుజన ఆత్మగౌరవం కోసం తన సర్వాన్ని ధారబోసిన మహా యోధులు సర్వాయి పాపన్న అని కొనియాడారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఈ మహాత్ముడు తెలంగాణలో పుట్టడం మనందరికీ గర్వకారణమన్నారు. ఈయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు కలాలి భూపాల్ గౌడ్,



విట్టల్ గౌడ్, నర్సింలు గౌడ్ , సంతోష్ గౌడ్ , నాగరాజ్ గౌడ్, సందీప్ గౌడ్ ,సాయిరాం గౌడ్, రాజేశ్వర్ గౌడ్, ఘటంగారి ఈశ్వరప్ప, అందోల్ కిష్టయ్య, ముద్దపురం రవి, సంగమేశ్వర్ రెడ్డి, నజీర్, రవి ,నవాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మెదక్ ఆర్ డి వో.. రమాదేవి**

గతమూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద శంకరంపేట మండలంలోని చెరువులో కుంటలు జలకళను సంతరించుకున్నాయి.. వర్షం నీటితో చెరువులు కుంటల నుండి నిండుకుండలా మారాయి. దీంతో చెరువులో నీరు అలుగులు పారుతున్నాయి. సోమవారం మెదక్ ఆర్ డి ఓ పెద్ద శంకరంపేట మైసమ్మ కట్ట చెరువు సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని మల్కాపూర్ శంకరంపేట్ బద్దారం లోని చెరువులో అలుగులు పాడుతున్నాయి.. పెద్ద శంకరంపేట లో ఒక ఇల్లు కూలిపోగా వారిని ఒక కమ్యూనిటీ హాల్కు తరలించినట్లు ఎమ్మార్వో శ్రీనివాస్ తెలిపారు.. మండలంలో భారీ వర్షాల కారణంగా ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆర్డిఓ తెలియారు.. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాలుగా తరువాత




అలుగులు రావడం తో గ్రామస్తులతో కలిసి కట్టమైసమ్మ చెరువు వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ గ్రామపంచాయతీ ఈవో వెంకట్ రాములు గ్రామ పెద్దలు పాల్గొన్నారు....

# విజేత.హై స్కూల్. నియో ప్రగతి పాఠశాలల్లోఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహణ

**కల్హే ర్ /నారాయణఖేడ్. 18. ఆగస్టు ట(ప్రజా జ్యోతి.ఈ.** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో గత నాలుగైదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు ప్రభావము వలన అంతరాయం కలగడం తో కృష్ణాష్టమి వేడుకలను ఆలస్యంగా నిర్వహించడం జరిగిందని ఏదైనా శ్రీకృష్ణ స్వామి దయవలెను నిర్వహించడం ఆ భగవంతుని దయవలన విజేత హై స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణ, రాధల వేషధారణతో ఆకట్టుకుని





అందరినీ అలరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, భజనలతో వేదికను కలకళాలడించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..శ్రీకృష్ణుని జీవితచరిత్రలోని ధర్మం, న్యాయం, నీతి ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలవాలి. విద్యతో పాటు సంస్కారం, సంప్రదాయాలను కూడా పిల్లలు అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.నియోప్రగతి ఉన్నత పాఠశాల శ్రీకృష్ణ జన్మాష్టమి నియోప్రగతి ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె.ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన గోపిక, కృష్ణుల వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.ప్రకాష్, కరస్పాండెంట్ కె.వెంకటరత్నం, పాఠశాల చైర్మన్ కమ్మరి గుండా చారి గారు మరియు ఉపాధ్యాయబృందం, విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారు.

# శ్రావణ సోమవారనికి శ్రీ కైలాసగిరి శివాలయానికి పోటెక్కిన భక్త జనం

**దర్శనానికి విచ్చేసిన ప్రతి ఒక్కరు అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులు**



**జహీరాబాద్, ఆగష్టు 18( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని శ్రీ కైలాసగిరి శివాలయానికి భక్తులు ఉదయం ఐదు గంటల నుండి ప్రజలు పొటెత్తారు. శివాలయం ఆలయ ప్రాంగణం శివనామా స్మరణంతో మారుమోగిపోయింది. ఉదయం ఆలయంలో స్వామివారికి అభిషేకం, జాలాభిషేకం, బిల్వార్చన వివిధ పూజ్యా కార్యక్రమాలు పూజ్యారులు గణేష్ స్వామి, నందు స్వాముల ఆధ్వర్యంలో నర్వహించారు. శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా కైలాసగిరి శివాలయంలో సంజీవ్ రెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివాలయం దర్శనానికి విచ్చేసిన ప్రతి ఒక్కరు అన్న ప్రసాదం స్వీకరించి వెళ్లారు. శివాలయా నికి ధర్శిణానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు, వ్యాపార వేతలు అల్లాడి వీరేశం, అల్లాడి నర్సిములు అని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం లో సేవకులు మలేష్ యాదవ్, కృష్ణా రెడ్డి, రమేష్, నాగేష్ వారి బృందం పాల్గొన్నారు.

# వర్షాల బీభత్సం వల్ల రహదారుల మూసివేత:సీఐ వెంకట్ రెడ్డి




**సిర్గాపూర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :**సంగారెడ్డి జిల్లా కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కంగ్టి, సిర్గాపూర్, కల్హేర్ మండలాల్లోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులను మూసి వేసినట్లు సిఐ వెంకట్ రెడ్డి తెలిపారు. వాగులు, వంకలు పొంగి రోడ్లపై ప్రవహిస్తున్నందున, ముందు జాగ్రత్త చర్యగా కల్హేర్ నుండి పిట్లం, మీరా?స్పేట్, వాసర్ నుండి కంట్టి, రాసోల్ నుండి కంట్టి, జంగి(శే) నుండి కంట్టి, వంగ్దాల్ నుండి గైరాన్ తండా, తడ్కల్ నుండి దొంగ బాన్సవాడ రోడ్లను మూసివేస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# బొక్కస్గాంలో కూలిన ఇల్లు



**సిర్గాపూర్ ఆగస్టు 18(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని బొక్కస్గాం గ్రామంలో సోమవారం ఓ ఇల్లు కూలింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కమ్మరి గంగాధర్ నివసిస్తున్న ఇంటి వెనుక భాగం వర్షానికి బాగా తడిసి కూలిందని బాధితుడు వాపోయారు. రాత్రి సమయంలో కుటుంబ సభ్యులు అందరూ ఇదే ఇంట్లో నిద్రించారన్నారు. సోమవారం తెల్లవారుజామున కూలిన శబ్దం వినగానే ఇంట్లో సభ్యులంతా బయటకు వచ్చినట్లు చెప్పారు.

# ఘనంగా బహుజన బందుకు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**బహుజన ధీరత్వానికి ప్రతీక సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్**

**అల్లాదుర్గం ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండలం లోని అయాగ్రామాలల్లో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామంలో గౌడ సంఘము ఆధ్వర్యంలో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘము నాయకులు మాట్లాడుతు పిడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికీ గర్వకారణం.సామాజిక రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి,వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది, మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన బహుజన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి నేడు. పేద ప్రజల పక్షాన నిలబడి అప్పటికి తన పోరాట పటిమతో నిజాం రాజులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.ఈ కార్యక్రమం లో కుసంగి శ్రీనివాస్ గౌడ్, నర్సింహ గౌడ్ శ్రీరాములు గౌడ్, సత్యనారాయణ గౌడ్ రవీందర్ గౌడ్,దుర్గాగౌడు శివ గౌడ్,కృష్ణ గౌడ్ నితిన్ గౌడ్ కాషాగోని వినీల్ గౌడ్ సత్యనారాయణ గౌడ్. మూస్తేధర్ ప్రభు గౌడ్ యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## సిర్గాపూర్ లో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళి



**సిర్గాపూర్ ఆగస్టు 18(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ లో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బడుగు, బలహీనవర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటను జయించిన పాపన్న గౌడ్, వారికి రాజ్యాధికారాన్ని అందించిన తొలి బహుజన చక్రవర్తి అని స్థానిక గౌడ సంఘం అధ్యక్షుడు సారా రాజాగౌడ్, ఉపాధ్యక్షుడు లక్ష్మాపురం రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాగౌడ్, సంజీవరావు, బాలశెట్టి తదితరులు ఉన్నారు.

# జహీరాబాద్ పట్టణంలో గుంతల మయంగా మారిన రోడ్లను బాగు చేయాలి

**మురికి కాలువలు సిసి రోడ్లు నిర్మించాలి**

**అధికారులు ప్రజా ప్రతినిధులు పర్యటించాలి**

**సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా వినతి**

జహీరాబాద్,ఆగస్టు 18( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణంలో రోడ్లు, మురికికలువలు పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర సమస్యలతో పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే రోడ్లకు రిపేర్లు చేయాలని కొత్తగా సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మించాలని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. సిపిఎం నిర్వహించిన బస్తీ బాటలో వచ్చిన సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు మహిపాల్ మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంలో ఏ కాలనీలో చూసినా రోడ్లు మురికి కలలు పూర్తిగా దెబ్బతిని ప్రజలు అవసపడుతున్నారని నడవడానికి కూడా వీలు లేకుండా ద్విచక్ర పూర్తిగా బురదమయంగా మారాయని తక్షణమే అధికారులు ప్రజాప్రతినిధులు పర్యటన చేయాలని వాటిని బాగు చేయాలని శాశ్వత పరిష్కారంగా సిసిరోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. మురికి కలువలు దెబ్బతినడంతో దుర్వాసన వస్తుందని అన్నారు. రహ్మత్ నగర్ ఆదర్శ్ నగర్ కాలనీ వసంత విహార్ ఆనంద్ నగర్ కాలనీ క్రిస్టియన్ కాలనీకి వెళ్లే రోడ్డు భరత్ నగర్ కు వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఈ కాలనీలో వీధిలైట్లు కూడా సరిగా పనిచేయడం లేదని ప్రజలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నా అధికారులు ప్రజాప్రతి నిధులు పట్టించుకోకపోవడం సరైనది కాదని అన్నారు. తక్షణమే పర్యటించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తిరుపతి, సలీం, బక్కన్న, ముత బీర్, ప్రజాసంఘాల నాయకులు కిరణ్ నరేష్ నారాయణ, మహేశ్వర్, జోనా నరేష్, తదితరులు పాల్గొన్నారు.




## ఖేడ్ నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**: డీఎస్పీ**





సిర్గాపూర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ప్రజలు ఇప్పటికైన అప్రమత్తంగా ఉండాలని ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం సిర్గాపూర్ మండలంలోని వాసర్ గ్రామాన్ని సందర్శించారు. స్థానిక ఊరవాగు వంతెనను స్థానిక తహశీల్దార్ హేమంత్, ఎస్సై మహేష్ తో కలిసి పరిశీలించారు. వాగులు ప్రవహిస్తున్నప్పుడు అందులోంచి దాటే ప్రయత్నం చేయరాదని, భారీ వర్షం కురుస్తున్నప్పుడు బయటకు రావద్దని చెప్పారు. సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు.

## కొప్పోల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో కాశీబుగ్గ....

**పెద్ద శంకరంపేట్**

**ప్రజా జ్యోతిః**





పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ప్రముఖ శివాలయం కొప్పోలు ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ఉదయం కాశిబుగ్గ జలం గర్భగుడిలోని శివలింగానికి అభిషేకం చేసి వెళ్లిందని ఆలయ అర్చకుడు సంఘప్ప తెలిపారు.. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో ఏదో ఒక రోజు భూగర్భం నుంచి జలం పైకి వచ్చి గర్భాలయంలోని శివలింగానికి అభిషేకం చేసి నీరు వెళ్ళిపోతుంది.. ఆ జలం ఎక్కడి నుంచి వస్తుంది ఎక్కడికి వెళ్తుందనేది ఇప్పటికీ అంతుపట్టని రహస్యం ఆలయంలో కాశిబుగ్గ వచ్చిందని వార్త భక్తులు తెలుసుకోవడంతో పెద్ద శంకరంపేట మండల వ్యాప్తంగా స్వామివారి దర్శనానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.. పెద్ద శంకరంపేట మండల రైస్ మిల్ అసోసియేషన్ తరపున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేకమైన ఏర్పాట్లను చేశారు...

# వరద బాధితుల ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** భారీ వర్షాల కారణంగా వరద ఉధృతి పెరిగి మండల పరిధిలోని బొడ్మట్ పల్లి లో ఎస్సీ కాలనీలోకి వరద నీళ్లు అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి వరదలు రావడంతో ప్రజలు బిక్కు బిక్కుమంటూ రాత్రంతా నిద్ర లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వరద ప్రభావిత కాలనీలో పర్యటించి వారు పడ్డ ఇబందులను బాధితులకు అడిగి తెలుసుకున్నారు. బియ్యం, నిత్యవసర సరుకులు తడిసిపోయాయి, వెంటనే వారికి సంబంధిత అధికారులు రేషన్ బియ్యం సప్లై చేశారు. వరద ఉధృతి ఊళ్లోకి రావడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని వెంటనే తగు పరిష్కారాన్ని సంబంధిత అధికారులు ఉండి ప్రజల సమస్యను తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, డిపిఓ యాదయ్య, డిఇఇ రాధాకృష్ణ, డిఈ సుబ్బలక్ష్మి, మండల రెవెన్యూ అధికారి తులసిరాం, ఎంపీడీవో రియాజుద్దీన్,ఆర్ఐ సాయి శ్రీకాంత్, పంచాయతీ సెక్రటరీ కే .మౌనిక , నాయకులు మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, మాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్ యూసుఫ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, సర్వాణి లక్ష్మణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఇంద్రమ్మ ఇండ్ల నమూనా నిర్మాణం కోసం తవ్విన గుంతల్లో వర్షపు నీరు నిలువ..

శిథిల అవస్థలు నిర్మాణం ఎప్పుడు?

**కల్హే ర్. 18. ఆగస్టు టప్రజా జ్యోతి...ఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ ఆవరణలో నమూనా నిర్మాణం కొరకు చేపట్టిన ఇంద్రమ్మ గృహ శిథిలావస్థలో ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణం యొక్క నమూనా ఇండ్లను ప్రతి మండల కేంద్రంలో నిర్మించాలని సదుద్దేశంతో మీట్ పిల్లర్ల వరకే నిర్మాణం చేసి వదిలివేయడం తూతూ మంత్రం అన్నట్లుగా అధికారులు ఉన్నారా లేక నిర్మాణంలో ఏదైనా జాప్యం జరుగుతుందా. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారంలో కనీసం రెండు లేక మూడుసార్లు వచ్చి నమూనా కు నిర్మిస్తున్న గృహ నిర్మాణం గురించి తెలుసుకోవడానికి వస్తున్నారు



కానీ బేస్మెంట్ పిల్లర్లు గుంతలమయం తప్ప ఏమి కనిపించడం లేదని వచ్చినవారు వాపోతున్నారు నమూనా ఇళ్ల నిర్మాణం చేపట్టి అందరికీ ఆదర్శవంతంగా ఉండాలని వారు కోరుకుంటున్నారు

# భారీ వర్షాలకు తెగిన రోడ్డు

రాకపోకలు స్తంభించడంతో ప్రజల అవస్థలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 18:** గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శివ్వంపేట మండలంలోని పలు గ్రామాలలో చెరువులు, కుంటలు నుండి అలుగు పారుతున్నాయి, ఆదివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి పోతుల బోగుడ సమీపంలో గల కల్వర్టు తెగి రాకపోకలు స్తంభించాయి,ఉసిరిక పల్లి చౌరస్తా నుండి వెల్దుర్తి వరకు ఒక వరుస ఉన్న బీటీ రోడ్డును గత కొద్ది నెలల క్రితం రెండు వరుసల రోడ్డు గా నిర్మించారు, అయితే మండల పరిధిలోని పోతుల బోగుడ శివారులో గల కల్వర్టు నుండి పాంబండ పల్లె చెరువు, కొత్తచెరువు, బండమీది పల్లె చెరువు, పలు కుంటలు నుండి ఆ కల్వర్టు ద్వారా నీళ్లు పారేవి, రెండు వరుసల రోడ్డు నిర్మాణం చేసినప్పుడు కల్వర్టును నామమాత్రంగా నిర్మించడంతో ఆదివారం కురిసిన వర్షానికి కల్వర్టు కొట్టుకుపోయి



రోడ్డు మార్గం తెగిపోయింది, అటువైపుగా వెళ్లే గ్రామాలకు, రాకపోకలు రాకపోకలు స్తంభించి ఆ గ్రామాల ప్రజలు అవస్థలు పడ్డారు, అధికారులు ఇకనైనా మేల్కొని రోడ్డు మార్గాన్ని నాణ్యతతో నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు,

## అధైర్య పడవద్దు అధికార యంత్రాంగం అండగా ఉంది.





కలెక్టర్ రాహుల్ రాజ్.

వరద నీరు ఇండ్లలోకి చేరిన సందర్భంలో పాడైన నిత్యవసర వస్తువులను పరిశీలించిన కలెక్టర్

తక్షణ సహాయక చర్యలపై దృష్టి సారించాలని తాహసిల్దార్ ను ఆదేశించిన కలెక్టర్.



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండలంలోని బొడ్మట్ పల్లి గ్రామంలో నిన్న రాత్రి వర్ష నీరు ఇంటిలోకి వచ్చిన బాధితుల ఇంటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెదక్ జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో టేక్మాల్ మండలంలో వర్షం బీభత్సం సృష్టించింది. నిన్న రాత్రి ఎడతెరిపి వాన కురవడంతో వర్షపు నీరు పెద్ద ఎత్తున రావడంతో మండలంలో కుంటలు, లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇందులో భాగంగా వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో కలెక్టర్ ఆ ప్రాంతాన్ని సందర్శించి ప్రజలకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేస్తూ జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సహాయక చర్యలపై అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. వరద నీరు ఇండ్లలోకి చేరిన సందర్భంగా వాటిని తొలగించే ఏర్పాటు చేయాలని పాడైన నిత్యవసర వస్తువులను అంచనా వేసి తక్షణ సహాయ సహకారాలపై దృష్టి సారించాలని కలెక్టర్ తహసిల్దార్ తులసిరామ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ యాదయ్య, ఆర్డీవో రమాదేవి, డి ఈ ఈ రాధాకృష్ణ, డి ఈ సుబ్బలక్ష్మి , సీఐ రేణుక,ఎంపీడీవో రియాజుద్దీన్ , ఎస్సై రాజేష్ ,ఆర్ఐ శ్రీకాంత్, పంచాయతీ సెక్రటరీ కే.మౌనిక సంబంధిత అధికారులు, పోలీసులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, మాజీ జిల్లా కోప్షన్ నెంబర్ సయ్యద్ యూసుఫ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వినాయక విగ్రహాల ప్రతిష్టాపన ఆన్ లైన్ నమోదు తప్పనిసరి

: సీఐ





**సిర్గాపూర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :**సంగారెడ్డి జిల్లా కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. .వినాయక విగ్రహాల ప్రతిష్టాపనకు ప్రతి ఒక్కరూ ఆన్ లైన్ లో లో వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మండపం వద్ద వాలంటీర్లు, కమిటీ సభ్యులు 24 గంటలు ఉండేలా చూడాలని, డీజేలకు అనుమతి లేదని తెలిపారు. ఈ సూచనలు సిర్గాపూర్ లోని వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో వెలువడ్డాయి.

## అధిక వర్షాలకు కూలిన గృహాలను పరిశీలించిన.

మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్, మున్సిపల్ కమిషనర్



**కల్హే ర్. 18. ఆగస్టు టప్రజా జ్యోతిఊ** సంగారెడ్డి జిల్లాలోని అన్ని మండల పరిధిలోని గ్రామాలలో గత నాలుగైదు రోజులు గా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురియడంతో ఖేడ్ మున్సిపల్ పరిధిలోని మంగల్ పేటలో కల్హే ర్ లచ్చమ్మ కు చెందిన గృహం కూలి పోయింది. దీంతో సమాచారం అందుకున్న మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సోమవారం ఉదయం కూలి పోయిన గృహాలను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ కు సమాచారం అందించారు. దీంతో వారు మంగల్ పేటలోని రెండు , మూడు వార్డులలో వారు తిరుగుతూ పాక్షికంగా కూలిన గృహాలను వారు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అందాల్సిన ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందజేస్తామన్నారు. ప్రమాదకరంగా మారిన కూలిన గృహాలలో ఉండరాదని, అవసరమైన వారికి వసతుల సదుపాయాలను కల్పిస్తామన్నారు. వారి వెంట వార్డ్ ఆఫీసర్ కృష్ణ, శానిటేషన్ అధికారి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు

## ఆర్టీసీ నారాయణఖేడ్ డిపో తనిఖీ చేసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుష్రోష ఖాన్.



**కల్హే ర్. నారాయణఖేడ్. 18. ఆగస్టు ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖే డిపో సందర్శించడం జరిగినది. . మెదక్ రీసన్ ప్రాంతీయ అధికారి. విజయ భాస్కర్ డిప్యూటీ రీజినల్ మేనేజర్. ఎస్ హెచ్ కె మూర్తి. అలాగే డిప్యూటీ సిపిఎం. హైదరాబాద్ జోన్ శ్రీనివాస్ . డిపోను తనిఖీ చేయడం. జరిగినది. గ్యారేజీ అలాగే డి ఎం కార్యాలయం రికార్డ్స్ పరిశీలించడం జరిగినది.డి ఎం మల్లేశం. అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు. మెకానికల్ ఇంజనీర్ దశరథరావు. సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నందలాల్. సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ. తదితరులు ఉద్యోగులు పాల్గొని ఈడి స్వాగతించారు

# ఘనంగా బోనాల పండుగ

**ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 18:** శివ్వంపేట మండలం కొంతన్ పల్లి గ్రామంలో సోమవారం నాడు శ్రావణమాసం బోనాల పండుగ ను పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, రైతులు దిన దిన అభివృద్ధి చెందాలని గ్రామ దేవతలు కోరుకున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాధవ రెడ్డి, తెలంగాణ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ తరుణ్, కాంగ్రెస్ నాయకులు కమలాపూర్ సింగ్, మండల నాయకులు వారాల గణేష్, చక్రి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న అలుగులువాగులు పెద్ద చెరువులు . అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక...

**రెవెన్యూ మరియు పోలీస్ శాఖ**



**కల్హే ర్. 18. ఆగస్టు ట ప్రజా జ్యోతి** ఈ సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ పరిసర ప్రాంతాల్లో లో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణాపూర్ రాపర్తి.మీరఖాణపేట. బాచేపల్లి కృష్ణాపూర్ ఫతేపూర్ మార్డి. లోని చిన్న పెద్ద చెరువులు అన్ని అలుగులు. ప్రవహిస్తున్న ప్రదేశం వద్ద నీటి ప్రవాహంఎక్కువ ఉంటుంది.కావునఎవరు కూడా చేపల వేటకు గాని సాహస వీడియో రీల్స్ కొరకు. ఫోటోగ్రఫీ సెల్ఫీలు చేయకూడదని. పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు ప్రజలకు హెచ్చరించారు.గ్రామస్తులతో కలిసి శిథిల అవస్థకు చేరిన పాత భవనాలు కూలడానికి సిద్ధం ఉన్న కొ భవనంలో ఉండకూడదు. దగ్గరలోని పక్క భవనాలైనా స్కూలు భవనాలలో గాని తాత్కాలిక సౌకర్యం కలిగిస్తామని. ఇటువంటి అసౌకర్యం కలిగినచో పోలీస్ శాఖను గాని రెవెన్యూ శాఖను గాని సంప్రదించాలని తెలిపారు.కల్హే ర్. తాసిల్దార్ కే శివ శ్రీనివాస్. ఎంపీడీవో రమేష్ బాబు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుసూదన్ రెడ్డి. గ్రామపంచాయతీ సెక్రటరీలు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు....

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా

**భారీ వర్షాలకు కూలిన ఇండ్లు**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 18:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు శివ్వంపేట మండల కేంద్రంలో కూలిన ఇండ్లు,బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వం నుండి తగు ఆర్థిక సహాయం అందేలా చూస్తానని తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, సోమవారం నాడు మండల కేంద్రంలో యంపటి కృష్ణ,ముయ్యడి పెంటయ్య ఇండ్లు కూలడంతో వాటిని పరిశీలించి,అధికారులతో మాట్లాడి బాధితులకు ప్రభుత్వం నుండి సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు,వారి వెంట అధికారులు ఆర్, ఐ, కిషన్, సెక్రటరీ రమాదేవి, మండల కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, బిజిలిపురం సత్తయ్య,వారాల గణేష్, వజ్జ శీను,కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ఉన్నారు,

# హనుమంతుని దయ అందరికీ ఉండాలి



సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 18 చిన్నకోడూరు మండల పరిధిలోని చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామం ఆంజనేయ స్వామి ఆలయంలో నవగ్రహాల ప్రతిష్టమహెూత్సవానికి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, సిద్దిపేట 31వా వార్డ్ ఇంచార్జ్ పయ్యావుల సందీప్ యాదవ్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిక్కుడు అనిల్, యూత్ కాంగ్రెస్ నాయకులు జెల్ల అజయ్, దుగ్యని వెంకటేశం, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## వినాయక మండపం ఏర్పాటుకు ముందస్తు సమాచారం తప్పనిసరి

**రేగోడ్ సబ్-ఇన్స్పెక్టర్ పోచయ్య**



**రేగోడ్,ఆగష్టు 18( ప్రజా జ్యోతి న్యూస్)** మెదక్ జిల్లా రేగోడు మండలం పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన గణేష్ విగ్రహాలు పెట్టె ప్రతి ఒక్క మండపాల నిర్వాహకులకు సోమవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో రేగోడ్ సబ్ -ఇన్స్పెక్టర్ పోచయ్య ఒక ప్రకటనలో తెలిపిన ప్రకారం వివిధ గ్రామాలకు చెందిన చిన్ని పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక గణేష్ మండప నిర్వాహకులకు లింక్ పై మీ యొక్క గణేష్, మండపం వివరాలు అన్ని దిగువనా తెలిపిన లింక్ లో నమోదు చేసుకొని ఒక సెట్ జిరాక్స్ పోలీస్ స్టేషన్ లో ఇవ్వగలరు మీరు సరైన సమాచారం ఇచ్చినచో ఇట్టి మండపలకు పోలీస్ వారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగ కుండా సారైనా భద్రత ఏర్పాట్లు చేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరూ సకాలంలో పూర్తి సమాచారం ఇచ్చి సహకరించగలరు అని ఎస్ఐ పోచయ్య తెలిపారు.

## పెద్ద చెరువు ను పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్



**కొల్చారం (ప్రజాజ్యోతి) భారీ వర్షాలకు** నిండుకున్న సంగాయిపేట పెద్ద చెరువు జలకళ సంతరించుకుంది. సోమవారం అలుగుపారుతున్న పెద్ద చెరువు ను తహసీల్దార్ శ్రీనివాస్ చారి తో కలిసి. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆ చెరువును పరిశీలించి పారుతున్న జలకళ వద్ద గంగమ్మ కు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఆ గ్రామ రైతులతో కలిసి చర్చించారు. అత్యవసర మైతే తప్ప బయటకు వెళ్లోద్దని సూచించారు. అప్రమత్తం గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో వెంకట్ రెడ్డి, శంఖర్ గౌడ్, ఆగం గౌడ్ తదితరులు రైతులు ఉన్నారు.

## ఘనంగా యువ నాయకుడి జన్మదిన వేడుకలు



**రాయికోడ్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు మోట్లకుంట సంగమేష్ జన్మదినోత్సవము సందర్భంగా వీధి వీధిలోగుండా కార్యకర్తలు మరియు స్నేహితులు శాలువలతో సన్మానించి, కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యకర్తల, స్నేహితుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషదాయకమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వరం వైస్ ప్రెసిడెంట్ తుకారం, సిద్దు స్వామి, గంత శ్రీశైలం,సందీప్ స్వామి, నాట్కరి నాగరాజు, ఆరిఫ్,రవి, సల్లు భాయ్, ఇస్మాయిల్, మహమ్మద్, నాగరాజు తదితరులు ఉన్నరు.

# భారీగా కురుస్తున్న వర్షాలకు వివిధ పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు

ఏఓ వసంతరావు

**జగదేవపూర్: ఆగష్టు 18(ప్రజాజ్యోతి)** మండల వ్యాప్తంగా విస్తరంగా కురుస్తున్న వర్షాలతో సాగులో ఉన్న పైర్లలో పలు సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు తెలిపారు. ఈ రోజు ఇటిక్యాల్ లో పలు పంటలను పరిశీలించారు. ఈ వానాకాలంలో ఇప్పటివరకు సాధారణ వర్షపాతం 347.9 మి. మీ కాగా అంతకుమించి ఇప్పటికే 487.2 మి. మీ వర్షపాతం నమోదయిందని తెలిపారు. ఈ కారణంగా చేలల్లో నీరు నిలిచినందున ఇప్పటికే సాగు చేసిన పంటల్లో యాజమాన్య పద్ధతులు సక్షరక్షణం చర్యలు గురించి వివరించారు. 1.వరి :. నాటిన పొలంలో కాండం తొలిచేపురుగు పురుగు గనుక గమనించినట్లయితే కార్బో ప్యూరాన్ 3 జి గుళికలు ఎకరాకు 8-10 కిలోలు చొప్పున నాటిన 20 నుండి 25 రోజులలోపు వేసుకోవాలి. కాలవల ద్వారా వీలైనంతవరకు నీటిని తీసుకునే ఏర్పాటు చేసుకోవాలి. 2.పత్తి: అధిక వర్షాలకు పత్తిలో నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా తీసివేయాలి. వీలైనంత త్వరగా భూమిలో తేమను తగ్గించడానికి అంతర కృషి చేయాలి. దీని ద్వారా భూమిలో తేమ తగ్గి మొక్కలు సాధారణ స్థితికి చేరుకుంటాయి. అధిక వర్షాలకు నల్ల నేలల్లో వేరు తెగులు ఆశించే అవకాశాలు ఉన్నాయి, గమనించి కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బన్డిజం 1 గ్రాము లీటర్ నీటిలో కలిపి మొక్క మొదల్లలో తడపాలి. అధిక వర్షాలకు లేత పసుపు రంగు మారిన మొక్కలకు పోషకాలను ఆకుల ద్వారా 5 నుండి 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి మొక్క వయసును బట్టి 19.19.19 లేదా 13.0.45 నీటిలో కరిగే



ఎరువులను పిచికారి చేసినట్లయితే మొక్కలు సాధారణ స్థితికి చేరుతాయి. 3.మొక్కజొన్న : మొక్కజొన్న అధిక తేమను తట్టుకోలేదు చేనులో నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపించి అంతర్ కృషి చేయడం ద్వారా మొక్కలు సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉంది. మొక్కలు మోకాలు ఎత్తు దశలో ఉన్న పైరులో కాండం తొలిచే పురుగు గమనించినట్లయితే కార్బోఫ్యూరాన్ గుళికలు ఎకరాకు 3 కిలోలు సుడిలో వేసుకోవాలి. కత్తెర పురుగు గమనించినట్లయితే నివారణకు క్లోరంట్రానీలిప్రోల్ 0.4 మి. మీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటర్ నీటి కలిపి మొక్క సుడిలో పిచికారి చేయాలి. 4.కంది : కందిలో అధిక వర్షాలకు ఫైటోఫ్తారా ఎందు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున నివారణకు మాంకోజబ్ 3 గ్రాముల లేదా మెటలాక్సిల్ 2.0 రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

# యూరియా కోసం రైతులు అరిగోస

బి అర్ ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కనకయ్య

**జగదేవపూర్ : ఆగష్టు 18(ప్రజాజ్యోతి)**యూరియా కోసం రైతులు అరిగోస పడుతున్నారని మండల బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ దాచారం కనకయ్య పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరియా గోస ప్రభుత్వాల పాపమే అని రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో రాని కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులకు యూరియా సకాలంలో అందించ పోవడం తో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు, రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుందని వ్యాఖ్యానించారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీ లు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడం లో విఫలం అయ్యారనీ మండిపడ్డారు. ఇద్దరు కేంద్ర ఉసరు ఉట్టిగా పోదని అన్నారు. నాలుగు రోజుల నుండి వ్యసాయ పనులు వృధా చేసుకొని రైతులు పడిగాపులుకాస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపీ లకు తగిన గుణపాఠం చెపుతారు అని పేర్కొన్నారు,సిఎంరేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీ కి పోయాడు కానీ



ఎరువుల కొరత తీర్చలేదు. మీ ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి తిట్లు ఎక్కువ పని తక్కువ అని ప్రజలకు కావాల్సింది తిట్లు కాదు, పని కావాలి. రేవంత్ రెడ్డి కి తిట్ల మీద ఉన్న ధ్యాస.. పని మీద లేదు. రైతులు సూటిగా అడుగుతున్నార ని,కెసిఆర్ ఉన్నప్పుడు ఎరువులు ఎట్లా వచ్చాయి.. ఇప్పుడు ఎట్లా రావు అని అన్నారు. వెంటనే ఓటీపీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం పాస్ పుస్తకాలు, చెప్పులు లైన్లో పెట్టాల్సిన దుస్థితి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం పునరావృతం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీను, మండల యూత్ విభాగం అధ్యక్షులు బాలకృష్ణ,మాజీ వార్డు సభ్యులు గణేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇస్మాయిల్, ఖాజా, శాన్ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సహాయం

జగదేవ్ పూర్ : ఆగష్టు 18 (ప్రజాజ్యోతి)జగదేవ్ పూర్ మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో ఆదివారం ఉదయం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన ఎడపల్లి సత్యనారాయణ (70) అనే వృద్ధుడు కుటుంబానికి జగదేవ్



పూర్ మండల రజక సంఘం ఆర్థిక సహాయం అందజేసింది. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో మండల రజక సంఘం నాయకులు ఇటిక్యాల గ్రామంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాచకొండ సీతారాములు అక్కారం నరసింహులు రాచమల్ల నర్సింలు ఎడపల్లి వెంకటయ్య ఆంజనేయులు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగష్టు 18:** శివ్వంపేట మండలం పిలుట్ల గ్రామంలో బొమ్మిడాల శంకర్ నూతన గృహప్రవేశం కు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, వారితో పాటు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి, పిఎస్పీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, జడ్పీటీసీ లక్ష్మీకాంతం, కరుణాకర్ రెడ్డి, కమలాపుల్సింగ్, పిల్లుట్ల మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, సుధీర్ రెడ్డి, వారాల గణేష్, పిల్లుట్ల గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి, యువనాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బుర్ర మురళి గౌడ్, కరుణాకర్ రెడ్డి, పెద్దపులి సతీష్, పిల్లి మధు, దినేష్ రెడ్డి, బాసంపల్లి నరసింహులు,గాండ్ల ఆంజనేయులు, గోల్ల స్వామి, పిల్లి సుధాకర్, తలారి హనుమంతు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది...

# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే రసమయి పరామర్శ



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 18 :** మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ ముక్కిస తిరుపతి రెడ్డి సోదరుడు ముక్కిస బాపిరెడ్డి ఇటీవల మరణించగా, విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, వారి కుమారుడు వంశీకృష్ణ రెడ్డిని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముక్కిస తిరుపతి రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కిస తిరుపతిరెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు,స్థానిక నాయకులు లింగాల అర్జున్, ముక్కిస అంజిరెడ్డి పల్లె రాజు,పల్లె బాల్ రెడ్డి, తాడూరి రామ్ రెడ్డి,చిలువేరి బాల్ రెడ్డి,జనార్దన్ రెడ్డి,లక్ష్మారెడ్డి,రత్నాకర్,యేసు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

సిఐ మహేందర్ రెడ్డి

**జగదేవపూర్: ఆగష్టు 18(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండల ఎస్సై కృష్ణారెడ్డి నమ్మదగిన సమాచారం మేరకు తమ యొక్క సిబ్బందితో సోమవారం జగదేవపూర్ గొల్లపల్లి మధ్యలోని కెనాల్ వద్ద బైక్ పైన వెళ్తున్న ఒక వ్యక్తిని పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద 700 గ్రాముల ఎండు గంజాయి లభించినది. అతడిని విచారించగా తన పేరు గంగాపురం ప్రసాద్ వట్టిపల్లి గ్రామం జగదేవపూర్ మండలం నివాసిగా తెలిపి అట్టి గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మన్యం ప్రాంతం నుండి తీసుకొని వచ్చి హైదరాబాదులో అమ్ముటకు తీసుకొని వెళుతున్నాను అని చెప్పగా వెంటనే పోలీసు వారు అట్టి గంజాయిని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం గజ్వేల్ కోర్టులో హాజరు పరచడం జరిగినది. అతని వద్ద నుండి సెల్ ఫోన్, ఒక బైకును స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని పట్టడంలో కృషిచేసిన జగదేవపూర్ పోలీస్ సిబ్బంది జనార్ధన్, ఖాజా,శశికాంత్, లింగం, రవి,



సత్యనారాయణ, మహేష్ మరియు నాగరాజులను గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి గారు అభినందించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు కలిగివున్న వ్యక్తుల సమాచారం ఉంటే దయచేసి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# మర్కూక్ లో భారీ వర్షం

- కాళేశ్వరం కాల్వకు గండి
- మునిగిన పంటపొలాలు
- పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్

**మర్కూక్ఆగస్టు 18(ప్రజాజ్యోతి)** మర్కూక్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం రాత్రి భారీ వర్షం కురవడంతో పలు గ్రామాల్లో పంట పొలాలు వర్షం నీళ్లతో నిండిపోయాయి. అలాగే చెరువుకుంటలు నిండి జలకళ సంతరించుకున్నాయి. చేబర్తి నుండి ఇప్పలగూడెం వెళ్లే కాలేశ్వరం కాలువ భారీ వర్షంతో గండి పడింది. పంట పొలంలో ఉన్న నీరు కాలువలో చేరి ప్రవహిస్తుంది. చేబర్తి , ఇప్పలగూడెం, అంగడికిష్టాపూర్, మార్కూక్ త్ఇతర గ్రామాల్లో వరి పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. కూడా వెళ్లి వాగుకు జన్మస్థలమైన చేబర్తి పెద్ద చెరువు మత్తడి దుంకి వాగు ప్రవహించింది. సోమవారం మధ్యాహ్నం అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్



మండలంలోని పలు గ్రామాల్లో వర్షం నీరుతో మునిగిన పంటలను పరిశీలించారు. అలాగే కాలేశ్వరం కాలువలు పరిశీలించారు. భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంట నష్టం పై కలెక్టర్ నివేదిక అందించడం తెలిపారు. చేబర్తి మర్కూక్ గ్రామాల మధ్య రోడ్డుపై నీరు ప్రవహించడం వల్ల రాకపోకలు నిలిచిపోయాయి.

# మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**మిరుదొడ్డి:18-ఆగష్టు( ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో పోలీస్ స్టేషన్ ల చుట్టూ పరిసర ప్రాంతాలను, మరియు సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు, ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ గారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు సీసీటీఎన్ఎస్ ఆన్లైన్ డాటా ఏరోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని ఆమె తెలిపారు ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి తెలిపారు, ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని పోలీస్ సిబ్బందికి వెల్లడించారు పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి



రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆమె తెలిపారు, విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని వెల్లడించారు, విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపి రవీందర్ రెడ్డి, దుబ్బాక సిఐ శ్రీనివాస్, ఎస్ బి ఇన్స్పెక్టర్ కిరణ్, మిరుదొడ్డి ఎస్ఐ సమత, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశనికి హాజరైన

- చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):**మండలం తుక్కాపూర్ గ్రామం నెవూరి నరేష్ రెడ్డి నూతన గృహప్రవేశానికి హాజరైన చెరుకు శ్రీనివాస్ రెడ్డి వారితోపాటు దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్నం భూపాల్ రెడ్డి, మల్లా రెడ్డి, టి జె ఎస్ రాజిరెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగుల సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు

## విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు..?

స్పెషల్ ఆఫీసర్ల జాడలేదు



**నంగునూరు (ప్రజా జ్యోతి)** నంగునూరు మండలంలో పారిశుధ్యం పడకేసిందని, ప్రజలు సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడతున్నారు , స్పెషల్ ఆఫీసర్లు జాడే లేదు బి ఆర్ ఎస్ నాయకుడు అనగోని పరశురాములు గౌడ్ పేర్కొన్నారు. సోమవారం రోజు విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు పరశురాముల గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి రెండు సంవత్సరాలు పూర్తికావస్తున. ప్రజాక్షేత్రంలో వ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు వెళ్లే ధైర్యం చేయలేక గ్రామాలలో సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత స్పెషల్ అధికారుల పాలన అంటూ ప్రజలను మరోసారి మోసం చేస్తూ నేటి వరకు స్పెషల్ అధికారులు కనిపించకుండా కనీసం వారి వారి గ్రామాలలో ఆయా గ్రామానికి ఎవరు స్పెషల్ అధికారీ అనే విషయం కూడా తెలియకుండా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ వదిలేసి, ఆరు గ్యారెంటీ ల విషయంలో ప్రజలను ఎలా మభ్యపెట్టిందో సర్పంచ్ల పదవీకాలం ముగిసిన తర్వాత స్పెషల్ అధికారుల పరిపాలన అంటూ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఉండటం వల్ల గ్రామపంచాయతీలలో ఎక్కడికి అక్కడ సమస్యలు పేరుకుపోయి బ్లీచింగ్, మురుగునీరు విద్యుత్ దీపాల సమస్యలతో గ్రామపంచాయతీలు అస్తవ్యస్తంగా బెడద ఎక్కువ ఉండడంవల్ల ప్రజల అనారోగ్య బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నిస్తూ ప్రజలపై ప్రజారోగ్యంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు కేసీఆర్ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ప్రజా పాలన అని మార్పుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజలను అనేక రకాలుగా ఇబ్బంది పెడుతూ చోద్యం చూస్తూ ఉందని ఇదే వైఖరి కొనసాగితే ప్రజాక్షేత్రంలో ప్రజల తిరుగుబాటు తప్పదు అనిహెచ్చరించారు

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 18 :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బి. సౌజన్య కోరారు. మండలంలోని తోటపల్లి గ్రామంలో సోమవారం రోజున కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించిన ఆమె గ్రామస్తులతో మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. ప్రస్తుత వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాను ఎక్కువగా వాడుతున్నారు కాబట్టి, వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో ప్రజలు తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో



అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలని, కరెంట్ లైన్ లు, స్తంభాలు, ఇతర ఎలక్ట్రికల్ వస్తువులకు దూరంగా ఉండాలని, జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆకునూరు ఎంపీపీఎస్ విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత

**చేర్యాల ఆగస్టు18(ప్రజాజ్యోతి) :** ఆకునూర్ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఎంపీపీఎస్ లో ఉత్తీర్ణత సాధించిన 3,4,5వ తరగతి విద్యార్థులకు గ్రామ వాస్తవ్యులు ఎన్ఆర్ఐ సోమిరెడ్డి రామకృష్ణారెడ్డి వారసుల సహకారంతో సోమవారం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడిచెల్మి అయోధ్య చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు అయోధ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులచే చక్కటి నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్తులు విద్యార్థులు సహకరించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పరీక్షల్లో చదువులో మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు పోటీపడి చదువుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడం సంతోషకర విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి,




ప్రేమ్ కుమార్, సమ్మయ్య, రాజయ్య, రాధాబాయి, సరోజినీ దేవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు అందె అశోక్, కోతి దాసు, సూర రాజు, సూర సంపత్, పులిగిళ్ల సంపత్, కే.యాదగిరి, కోయినేని శ్రీనివాస్, తొట్టె రమేష్, ఉడుత విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ తో రామగల్ల అంజయ్య మృతి

**చేర్యాల ఆగస్టు18(ప్రజా జ్యోతి) :** చేర్యాల పట్టణానికి చెందిన గౌతమి ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ రామగళ్ళ అంజయ్య (60) బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు. సోమవారం పాఠశాలకు వెళ్లిన అంజయ్య ఒక్కసారిగా కుప్పకూలి



పడిపోయాడు. గమనించిన పాఠశాల సిబ్బంది, కుటుంబ సభ్యులు హుటాహుటిన చేర్యాల పట్టణంలోని అక్షర ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తన కళ్ళముందే సోదరుడు అంజయ్య అకస్మాత్తుగా మరణించడంతో తమ్ముని మరణాన్ని తట్టుకోలేక జేఏసీ చైర్మన్ డా. పరమేశ్వర్ కన్నీటి పర్యంతమయ్యాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఘనంగా ఎటిగడ్డ కిష్టాపూర్ లో జాతర




**గజ్వేల్ ఆగస్టు 18(ప్రజాజ్యోతి )** గజ్వేల్ పట్టణంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కృష్ణాపూర్ గ్రామంలో సోమవారం హనుమాన్ దేవాలయం వద్ద ఘనంగా జాతర సాగింది గ్రామస్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు జాతర ఉత్సవాలకు బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ గజ్వేల్ టౌన్ అధ్యక్షుడు మనోహర్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు దయాకర్ రెడ్డి పవన్ రమేష్ లక్ష్మీనారాయణ నరసింహారెడ్డి వెంకటరెడ్డి స్వామి సంతోష్ కనకరాజు రవి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## శాంతి భద్రతల పరిరక్షణ కై గణేష్ మండపాల ఆన్లైన్ నమోదు విధానం

ఎస్ఐ బోయిని సౌజన్య




**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 18:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ కోసం, గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ రూపొందించిన ఆన్లైన్ పోర్టల్లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఎస్ఐ బి. సౌజన్య కోరారు. ఈ ఆన్లైన్ నమోదు కేవలం భద్రత, బందోబస్తు ఏర్పాట్ల కోసం మాత్రమేనని, దీనికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రతి మండపం యొక్క సమాచారం అందుబాటులో ఉంటే, అత్యవసర పరిస్థితుల్లో లేదా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భద్రతా చర్యలు తీసుకోవడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని ఎస్ఐ తెలిపారు. మండప నిర్వాహకులు తమ కంప్యూటర్లు లేదా మొబైల్ ఫోన్ల ద్వారా అనే లింక్ను ఉపయోగించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇది గణేష్ విగ్రహాల ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతి కోసం ఒక సరళమైన ప్రక్రియ అని తెలిపారు.

## కల్యాణం కమనీయం

- కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు
- ప్రతాప్ రెడ్డి ప్రత్యేక పూజలు



**మర్కూక్:ఆగస్టు 18(ప్రజాజ్యోతి )** వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ బాట లక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణం మహోత్సవం వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం స్వామివారిని భక్తులు అధికసంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. మధ్యాహ్నం హెూమం నిర్వహించి స్వామివారి కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. మాజీ జెడ్పిటీసి మంగమ్మ రాంచంద్రం దంపతులు కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ ఛార్జీ వంటేరు ప్రతాప్ రెడ్డి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రతాప్ రెడ్డికి శాలువా కప్పి సన్మానం చేశారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అలాగే కాంగ్రెస్ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, తిగుల్ మాజీ సర్పంచ్ భానుప్రకాష్ రావు కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి శాలువాలు కప్పి సన్మానం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు బాట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అర్చకులు ఉపేందర్, మధుపంతులు, స్వామి, నాగరాజు, వివిధ పార్టీల నేతలు ప్రవీణ్, రాజు, ఆశయ్య, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.